తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
23 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

## త్రాగునీటి బోరు,మినీ వాటర్ ట్యాంక్‌ల వద్ద

# లోపించిన పారిశుధ్యం

### అస్తవ్యస్తంగా తయారైన మినీ వాటర్ ట్యాంక్..



కల్లూరు, ఏప్రిల్ 22( జనం సాక్షి)
కల్లూరు పంచాయతీ లోని ఎల్లంకి స్టేట్ కాలనీ సమీపంలో పలు సమస్యలు తీష్ట వేశాయి. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు గతంలో బోరు ఏర్పాటు చేయడం జరిగింది. కొంతకాలం పనిచేసిన బోరు ఇటీవల గత రెండు సంవత్సరాల నుంచి బోరులోపల ఏర్పడిన సమస్య వలన త్రాగునీరు సక్రమంగా రావడంలేదు. పంచాయతీ పరంగా నల్లాల ద్వారా సరఫరా చేసే మంచినీరు ఏ సమయంలో వస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

మిగతా 2లో..

## రైతాంగాన్ని ఆదుకోవాలి:సీపీఎం

చిట్యాల ఏప్రిల్ 22(జనం సాక్షి):
అకాల వర్షం కారణంగా తడిసిన వరి ధాన్యం ను కొనుగోలు చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం చిట్యాల రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని వడ్లు తడిసిన పరిస్థితిలను సోమవారం నాడు ఆయన సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు వల్ల, నీరు లేక పంటలు నష్టపోయిన రైతులకు, అకాల వర్షం మూలిగే నక్క పై తాటి కాయ పడినట్లు గా అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు.తడసిన వరి ధాన్యం ను ఎలాంటి షరతులు లేకుండా సంబందిత అధికార, ప్రజాప్రతినిధులు కొనుగోలు చేయాలని, లేని పక్షంలో రైతులందరినీ రాజకీయాలకు ఉసమీకరించి ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ముందుగా వెలిమినేడు లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతుకు తగిన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నెలికంటి నర్సింహా, వెలిమినేడు గ్రమశాఖ కార్యదర్శి పంది నరేష్, రైతు సంఘం నాయకులు సుర్కంటి బుచ్చిరెడ్డి, దేశబోయిన నర్సింహా,నల్ల బుచ్చిరెడ్డి,యంపళళ లచ్చిరెడ్డి, సుర్కంటి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గులాబికార్యకర్తలతో దద్దరిల్లిన గుండాల మండలం

**గుండాల, ఏప్రిల్ 22(జనంసాక్షి) :**
గుండాల మండల కేంద్రం సోమవారం గులాబీ కార్యకర్తలతో దద్ధరిల్లింది. గులాబి భువనగిరి పార్ల మెంటు అభ్యర్థి క్యామ మల్లేష్ గుండాల మండల కేంద్రంలో పర్యటించారు. ఈ పర్యటనలో ఆలేరు మాజీ ఎం ఎల్ ఏ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్య కర్తలు, ప్రజలతో గులాబీమయమై, కార్యకర్తల కోలాహలంతో దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఎం పి అభ్యర్థి క్యామ మల్లేష మాట్లాడుతూపది సంవత్సరాలు కె సి ఆర్ ప్రభుత్వం లో తెలంగాణ ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిందో మీకు తెలుసు, కులం పేరు చెప్పి ఓట్లు అడుగు తున్నారు వారి మాటలు నమ్మొద్దు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని హామీల అమలులో విపల మయిందన్నారు. నాకు ఓటు వేసి గెలిపిస్తే ఎల్ల వేళల అందుబాటులో ఉంటానన్నారు. బడుగు బలహీనర్గాలకు చెందిన వాడని, మీ అమూల్య మైన ఓటును వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎం పి పి తాండ్ర అమరావతి, మండల పార్టీ అద్యక్షుడు ఎం డి ఖలీల్, డి సి సిబి చైర్ మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎం ఎల్ ఏ బూడిద బిక్షమయ్య గౌడ్, సుదగాని హరీ శంకర్ , వైస్ఎంపిపి మహేశ్వరం మహేందర్ రెడ్డి, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.






## తెలంగాణ - చత్తీస్గడ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ డిజిపి పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం,ములుగు,భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం సమన్వయంతో పనిచేయాలి : డీజిపి రవి గుప్తా ఐపిఎస్**

చర్ల ,ఎప్రిల్22(జనంసాక్షి)
ఈ రోజు తెలంగాణ రాష్ట్ర డిజిపి రవిగుప్తా ఐపీఎస్ హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా చర్ల మండలం చెన్నాపురం,పూసుగుప్ప, ఉంజుపల్లిలో గల పోలీసు భద్రతా బలగాల క్యాంపులను సందర్శించారు.డీజిపి గారితో పాటు అడిషనల్ డీజీపీ ఇంటిలిజెన్స్ శివధర్ రెడ్డి ఐపీఎస్,గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ ఐపిఎస్,%జ్రాఖీ% సౌత్ జోన్ అడిషనల్ డీజిపి రవిదీప్ సింగ్ సాహి,%జ్రాఖీ% సౌత్ సెక్టార్ హైదరాబాద్ జోన్ ఐజిపి చారుసిన్హా ఐపిఎస్,ఎస్ఐబి ఐజీపి సుమతి ఐపిఎస్ లు కూడా

మిగతా 2లో..

## అధైర్య పడకండి అండగా ఉంటాం.

**బాధిత కుటుంబాలను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..**



కరకగూడెం, (జనంసాక్షి): మండలంలోని అంగరిగూడెం, చొప్పాలా, రేగుళ్ళ, గొల్లగూడెం గ్రామాలలో ఆదివారం ఉరుములు గాలి దుమ్ముతో కురిసిన వర్షానికి కూలిపోయిన ఇల్లులను పైకప్పులను పరిశీలించి, అదేవిధంగా పిడుగుపాటుకు మృతి చెందిన గోగు రాంబాబు రైతు కు చెందిన రెండు ఎడ్లను,సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. మాట్లాడుతూ,ఎవరు అధైర్య పడొద్దు అని వారికి జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర సురేష్, భూక్య అర్జున్, భూక్య రామదాసు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి బోరు,మినీ వాటర్ ట్యాంక్‌ల వద్ద లోపించిన పారిశుధ్యం



వ్యవసాయ ,వ్యవసాయేతర రోజువారి కూలి పనులకు వెళ్లే ప్రజలు పనులు ముగించిన అనంతరం ఇంటికి వచ్చి న సందర్భాల్లో నీళ్లు లేక అవస్థలు పడుతున్నారు. కనీసం బోర్ వాటర్ అయినా తెచ్చుకుందామని వచ్చి బోరు కొట్టితే సుమారు అర్థగంట సమయం వరకు కేవలం ఒక బిందె నీళ్లు వస్తున్నాయని వాపోతున్నారు. ఈ విషయం స్థానిక ప్రజలు పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికి పరిష్కారానికి నోచుకోలేదు. పంచాయితీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా త్రాగునీటి బోర్ చుట్టూ ప్లాట్ ఫామ్ లేక, కంప చెట్లు, చెత్తాచెదారం పేరుకుపోయి అస్తవ్యస్తంగా తయారైంది. అదేవిధంగా ప్రజలకు మైక్రో ఫిల్టర్ ద్వారా స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు నిర్మించిన మినీ వాటర్ ట్యాంకు ద్వారా ప్రస్తుతం కలుషితమైన దుర్వాసనతో కూడిన నీరు సరఫరా కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మినీ వాటర్ ట్యాంక్ ద్వారా మంచి నీటిని పట్టుకునేందుకు ఏర్పాటు చేసిన ఇనప నల్లాలు గత రెండు సంవత్సరాల నుండి స్టక్ అయిపోయి పనిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై అనేకసార్లు పంచాయతీ అధికారులు ,సిబ్బంది దృష్టికి సమస్యను ప్రజలు తీసుకెళ్లినప్పటికిని పరిష్కరించకపోగా హేళనగా మాట్లాడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏదో కంటి తుడుపు చర్యగా మినీ వాటర్ ట్యాంకుకు ఇరుకుగా ఉన్న ప్రదేశంలో ఒక చిన్న ప్లాస్టిక్ నల్ల ఏర్పాటు చేసి మామ అనిపించారు. ఇటీవల తాగునీటి సరఫరా విషయంలో తరచూ ఏర్పడుతున్న ఇబ్బందిని ప్రజలు ప్రశ్నిస్తే, దీనికి పంచాయతీ సిబ్బంది చెప్తున్న సమాధానం పైపులు పగిలిపోయినాయి. మోటార్లు చెడిపోయినాయి అంటూ వారం రోజుల వరకు మినీ వాటర్ ట్యాంకులకు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . తదుపరి వారం రోజుల తర్వాత మళ్లీ నీటి సరఫరా పునరుద్ధించటం వలన భూమిలో వేసిన నీటి సరఫరా పైపుల్లో పేరుకుపోయిన బురద నీరు, దుర్వాసన కలిగిన కలుషిత నీటి తో ట్యాంకులకు సరఫరా అవుతుందంటూ ప్రజలు వాపోతున్నారు. మంచినీటి ట్యాంకులను కూడా సకాలంలో శుభ్రపరచకుండా సంబంధిత అధికారులు ,సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. మినీ వాటర్ ట్యాంక్ పరిసరాల్లో వివిధ రకాల పిచ్చి మొక్కలు పెరిగిపోయి పారిశుధ్యం లోపించింది. మండుతున్న ఎండలకు అధిక ఉష్ణోగ్రతలకు , వడగాల్పులకు దాహార్తికి అల్లాడుతున్నామని కలుషిత నీరు తాగలేక కూలి పనులు చేసి సంపాదించిన డబ్బులతో మినరల్ వాటర్ కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకుగాను నిరుపయోగంగా మారిన బోరుకు నూతనంగా మెటీరియల్ ఏర్పాటు చేసి బోరు వాడుకలోకి తీసుకురావాలని , పారిశుధ్యాన్ని తొలగించి,వాటర్ ట్యాంకుకు మరమ్మతులు చేపట్టి నాణ్యమైన ప్లాస్టిక్ నల్లాలు ఏర్పాటు చేసి ట్యాంకు ను శుభ్రపరచి స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యం కల్పించాలని, మండల స్థాయి అధికారులు, పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## తెలంగాణ - చత్తీస్గఢ్ సరిహద్దు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ డిజిపి పర్యటన

ఈ పర్యటనలో పాల్గొన్నారు.క్యాంపుల సందర్శనలో భాగంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులు మరియు సిబ్బందికి డీజిపి పలు సూచనలు చేశారు.నిషేధిత సిపిఐ మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుని, అభివృద్ధి నిరోధకులుగా మారిన మావోయిస్టుల వలన రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం హెలికాప్టర్ ద్వారా సారపాక ఐటీసి గెస్ట్ హౌస్ నకు చేరుకొని అక్కడ భద్రాద్రి కొత్తగూడెం,ములుగు,భూపాలపల్లి జిల్లాల పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మూడు జిల్లాల ఎస్పీలతో ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.డిజిపి గారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పొరుగు రాష్ట్రాల సరిహద్దు అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.చెక్ పోస్ట వద్ద పనిచేస్తున్న అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అక్రమంగా నగదు,మద్యం రవాణాను అడ్డుకోవాలని సూచించారు.గత ఎన్నికల్లో మాదిరిగానే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.అనంతరం డిజిపి తో పాటు అధికారులందరూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్,ములుగు ఎస్పీ డా.శబరీష్ ఐపిఎస్,భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ప్రభాకర్ ఖరే ఐపిఎస్,ఎస్ఐబి ఎస్పీ రాజేష్,ఓఎస్డి కొత్తగూడెం సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఏటూరు నాగారం ఏఎస్పీ మహేష్ జితే ఐపిఎస్,ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, CRPF అధికారులు ఆర్.కె పాండా,ఎం.కె మీనా,మోహన్,రితేష్ కుమార్ మరియు డీఎస్పీలు,సిఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

### ఇకో క్లబ్ , ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో

## ప్రపంచ ధరిత్రి దినోత్సవం

ఖమ్మం అర్బన్, ఏప్రిల్22(జనంసాక్షి)
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇకో క్లబ్ , ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇకో క్లబ్ కన్వీనర్ పి. కృష్ణవేణి బాటనీ లెక్చరర్ మాట్లాడుతూ అరుదైన జీవజాతులు నశిస్తున్నాయని, పక్షులు కనుమరుగవుతున్నాయని ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమి సారం కోల్పోతుందని, దీనిని ఒక ఉద్యమం గా చేపట్టాలని వివరించారు. వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, చరిత్ర విభాగం మాట్లాడుతూ నీటి వనరులు కలుషితమవుతున్నాయని రాను రాను ఆక్సిజన్ కూడా కొనుక్కునే పరిస్థితి వస్తుందని చెప్పారు. విద్యార్థులు కూడా మాట్లాడుతూ పెస్టిసైడ్స్ వల్ల అనేక రకాల వ్యాధులకు గురికావాల్సి వస్తుందని ఆర్గానిక్ కూరగాయలను పండించాలని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను పారద్రోలాలని వారి అభిప్రాయాలను తెలియజేశారు. తదనంతరం కళాశాల ఆవరణలోని ప్లాస్టిక్ ను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి వోలు జి . రామకుమార స్వామి డాక్టర్ మార్జియాన, పద్మారాణి, ఎన్ పద్మావతి పాల్గొని విజయవంతం చేశారు.




## ఘనంగా లెనిన్ 154 వ జన్మ దినోత్సవ వేడుకలు..

బూర్గంపహాడ్ ఏప్రిల్ 22 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల సిపిఎం పార్టీ కార్యాలయంలో రాజకీయ సిద్ధాంత కర్త, 1917 నుండి 1924వరకు సోవియట్ రష్యా ప్రభుత్వాధి నేతగా పనిచేసిన రష్యా బోల్షెవిక్ పార్టీ వ్యవస్థాపకుడు కామ్రేడ్ లెనిన్ 154 వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి సాధనాలను ప్రైవేట్ పెట్టుబడిదారుల చేతుల నుండి తప్పించడం, మార్కెట్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడం ద్వారా మాత్రమే కార్మిక కర్షక రాజ్యం స్థాపించడం సాధ్యమవుతుందని తద్వారా సోషలిజానికి మార్గం ఏర్పడుతుందని లెనిన్ నిరూపించారని అన్నారు. కానీ భారతదేశంలో మాత్రం అందుకు భిన్నంగా కార్మిక హక్కుల్ని కాలరాస్తు మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ రాజ్యాంగాన్ని లౌకికవాదాన్ని రద్దుచేసి మనువాద సంస్కృతిని ప్రవేశ పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిని ప్రజలు, రాజకీయ పార్టీలు వ్యతిరేకించాలని, రాబోయే ఎన్నికల్లో మతోన్మాదులను మట్టికార్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భయ్యా రాము, బర్ల తిరపతిరావు తదితరులు పాల్గొన్నారు.





## కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా జరగాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా జరగాలని జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్.ప్రియాంక, బిఎస్.లత అన్నారు.సోమవారం నాగారం మండలం వర్ధమానుకోటలోని వసుధ, వాసవి రైస్ మిల్లులు, నూతనకల్ లోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ బిఎస్.లత పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఉండాలని , అకాల వర్షాలు పడుచున్నందున ధాన్యం తడవకుండా చూడాలని సూచించారు.మిల్లుల యజమానులు పెండింగ్ సిఎంఆర్ రైస్ వెంటనే అందించాలని, మిల్లుల్లో గల స్టాక్ ను పరిశీలించారు.కుడకుడలోని ఐకేపీ ధాన్యం కేంద్రం, దురాజ్ పల్లిలోని నవరత్న రైస్ మిల్లును అదనపు కలెక్టర్ సిహెచ్. ప్రియాంక పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలని అన్నారు.అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలని,రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే ఆయా మిల్లులకు పంపాలని, అదే రోజు టాబ్ ఎంట్రీ జరగాలని సూచించారు. ఈ సందర్భంగా నవరత్న రైస్ మిల్లు పరిశీలించి పెండింగ్ సిఎంఆర్ వెంటనే అందించాలని యజమానికి సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు బ్రహ్మయ్య, కృష్ణయ్య కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వేగంగా వస్తే అంతే సంగతులు..

## ప్రమాదకరంగా ట్రాఫిక్ పోలీస్ స్టాండ్



దేవరకొండ పట్టణంలోని ఐబీ సెంటర్ వద్ద గత రెండు రోజుల నుండి ట్రాఫిక్ పోలీస్ స్టాండ్ ప్రమాదకరంగా దర్శనమిస్తుంది.కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. ట్రాఫిక్ పోలీస్ స్టాండ్ గత రెండు రోజుల నుండి నడి రోడ్డుపై కింద పడి ఉన్న ఎవరికి పట్టింపు లేదని, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని నడిరోడ్డుపై పడి ఉన్న ట్రాఫిక్ పోలీస్ స్టాండ్ నువెంటనే తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

జనం సాక్షి ,దేవరకొండ



# సైదిరెడ్డి గెలుపు కోసం గడప గడపకు ప్రచారం..



చింతపల్లి ఏప్రిల్ 22 (జనంసాక్షి): చింతపల్లి మండలం గడియ గౌరారంలో 28,29, బూత్ లో ఇంటింటికి బిజేపీ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపుకై డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. పున్న భీమేశ్వర్ మాట్లాడుతూ నిరుపేదల కోసం కరోనాకాలం నుండి ఇప్పటివరకు మరో ఐదు సంవత్సరాల వరకు ఉచిత రేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ గారిది మహిళల ఆత్మగౌరవం కాపాడే దిశగా నిరుపేదల కోసం స్వచ్ఛ భారత్ పేరుతో అనేక మందికి మరుగుదొడ్లు నిర్మించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పల్లపు ఈశ్వర్, పున్న భీమేశ్వర్ , గుర్రం విష్ణు, పాల్గొన్నారు.

# ఊరే శ్రీహరి మృతి బాధాకరం..



చింతపల్లి ఏప్రిల్ 22 (జనంసాక్షి) చింతపల్లి మండలం మాల్ గ్రామానికి చెందిన ఊరే శ్రీహరి మృతి బాధాకరం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ అన్నారు.సోమవారం ఊరే శ్రీహరి మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్,ఊరే లక్ష్మణ్, సిపిఐ రాష్ట్ర నాయకులు పళ్ళ నర్సింహా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో బి ఆర్ ఎస్ నుండి భారీ చేరికలు..

## ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర తో పాటు మరో ఇద్దరు మాజీ సర్పంచులు కాంగ్రెస్‌లో చేరిక..



తుంగతుర్తి ఏప్రిల్ 22 (జనం సాక్షి): నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకు భారీ చేరికలు కొనసాగుతున్నాయి. ఇందుకు తాజాగా మద్దిరాల మండలం ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే మండల పరిధిలోని గానుగుబండ గ్రామ మాజీ సర్పంచ్ నల్లూ రామచంద్ర రెడ్డి తో పాటు మానాపురం గ్రామ మాజీ సర్పంచ్ బానోత్ సోమేశ్ లు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామిల్ డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని భారీ చేరికలు ఉంటాయని తెలిపారు.

# ఆర్థిక సాయం అందుచేత..



సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 22.జనం సాక్షి. నారాయణపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు చిలువేరు నరసింహ %ష/శీ% పద్మ గార్ల కుమార్తె వివాహానికి జక్కిడి ధన్వంత రెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 2 క్వింటాళ్ల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లారీ బిక్షం కార్యదర్శి ఎడ్ల సత్తయ్య పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య జక్కిడి యాదిరెడ్డి రాసాల వెంకటేశం సోమనబోయిన చంద్రశేఖర్ రాచకొండ గిరి వడ్డేపల్లి రాములు పాలకుర్ల స్వామి చిలువేరు వెంకులు ,మురళి, రమేష్, రాకేష్, ఉప్పరగోని లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మేడేను జయప్రదం చేయండి : ఏఐటీయూసీ




నల్గొండటౌన్, ఏప్రిల్ 22(జనంసాక్షి) 138వ మేడేను ఘనంగా నిర్వహించి జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు.సోమవారము నల్లగొండ లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం లో మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు,పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అమెరికా నగరం హేమార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు, వారి గుండాలు,పోలీసులు జరిపిన తుపాకుల కాలుపులో చనిపోయిన వారి రక్తం తో తడిసి ఎగిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం లో పౌర ప్రజాస్వామ్య పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందని అన్నారు, పెన్షన్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.హమాలి,ఆటో,ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని, ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను పర్మనెంట్ చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగుల సిసిఎస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ,మధ్యాహ్న భోజనం కార్మికులకు 26,000 కనీస వేతనం చెల్లించా లని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షిం చాలని బ్యాంకులను కుదించారదని, గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని,అన్ని రకాల కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మే డే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎం డి సయీద్ , ఎడమ సుమతమ్మ, దోటీ వెంకన్న, కౌశాదికారి డి వెంకన్న జిల్లా నాయకులు ఎండి జానీ, శంకర్ ,గుండె రవి,వెంకట్ రాములు,కోట్ల శోభ ,వి లెనిన్,మల్లయ్య ,నీల వెంకటయ్య అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## సైదిరెడ్డి నామినేషన్ కి బయలుదేరిన బిజెపి నాయకులు..

చింతపల్లి ఏప్రిల్ 22 (జనంసాక్షి)
చింతపల్లి మండలంలోని పలు గ్రామాల బిజెపి నాయకులు సోమవారం శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ కి చింతపల్లి మండలం నుండి నల్లగొండకు పెద్ద సంఖ్యలో బయలుదేరారు... మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్క బీజేపీ నాయకులు సైనికుల పని చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో వెన్నం శేఖర్, కుకుడపు రామకృష్ణ, బొడ్డు మహేష్, సముద్రాల నగేష్, గొడుగు శ్రీనివాస్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, నాళ్ళ శివకుమార్, పున్న భీమేష్, కుందేళ్ళ చెనయ్య, కుందేళ్ళ శ్రీశైలం,గజ్జె అభినవ్, తదితరులు పాల్గొన్నారు..



## ఈనెల 25న కేసీఆర్ రోడ్ షో ను జయప్రదం చేయండి తాడికొండ సీతయ్య... మాజీ ఎంపీపీ

తుంగతుర్తి ఏప్రిల్ 22 (జనం సాక్షి)



ఈనెల 25న భువనగిరి లో టిఆర్ఎస్ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిర్వహించే రోడ్ షో కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేదని కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. కార్యకర్తల ను నాయకులను కాపాడుకోవడం కోసం మన అన్న డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సిద్ధంగా ఉన్నాడని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి క్యామా మలేష్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు .. రాష్ట్రం లో రాజకీయ అధికారమార్పిడి జరిగిన ప్రతి సారి వివిధ పార్టీ ల నుండి వలసలు పోవడం సహజ మని అన్నారు.. Brs కార్యకర్తలు ఎవ్వరు అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగాని కవిత రాములుగౌడ్.. దశరద.. గోపగాని శ్రీను. మల్లెపాక వెంకన్న. తడకమల్ల రవి. బొంకూరి మల్లేష్. వెంకటేష్. సాయి కిరణ్. మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలి..



మణుగూరు, ఏప్రిల్ 22 (జనంసాక్షి): మణుగూరు కిన్నెర కళ్యాణ మండపం నందు జరిగే పినపాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పిరినాకీ నవీన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మంగళవారం జరిగే సమావేశానికి రాష్ట్ర మంత్రి వర్యులు మహబూబబాద్ పార్లమెంట్ ఇన్చార్జి తుమ్మల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ,పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు హాజరుకానున్నారు. పినపాక నియోజకవర్గం లోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని తట్టుకొని విజయాలను సాధించాలి..

### మోడల్ టెస్టులు ద్వారానే మానసిక ధైర్యాన్ని పెంచుకోవాలి..
### జిల్లా వ్యాప్తంగా మోడల్ ఎంసెట్ నీట్ విజయవంతం..
### ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నేతలు..

మధిర ఆర్ సి ఏప్రిల్ 22 (జనంసాక్షి)
పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని తట్టుకొని విజయాలు సాధించాలని మోడల్ టెస్టుల ద్వారానే విద్యార్థుల్లో మానసిక ధైర్యం పెరుగుతుందని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయా నేతలు భాగం హేమంతరావు, పోటు ప్రసాద్ లు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మోడల్ నీట్ మరియు మోడల్ ఎంసెట్ పరీక్షను నిర్వహించారు. జిల్లా కేంద్రంలో స్థానిక డాక్టర్స్ అకాడమీ లో మోడల్ నీట్ ఇంజనీరింగ్ ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో ముఖ్య అతిథులుగా %ూ×ూఖీ% మాజీ జాతీయ నాయకులు భాగం హేమంతరావు, పోటు ప్రసాద్ లు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లోరాణించాలన్నారు. మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని, అదే విధంగా మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తా యని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్, నీట్ పరీక్షల్లో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఉండడానికి, ఎఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో 25 సంవత్సరాలుగా మోడల్ ఎంసెట్, నిర్వహిస్తున్నారని తెలిపారు.నీట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ పరీక్షలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు సమయం వృధా కాకుండా పరీక్ష ఎలా రాయాలో అనేది ఉపయోగమన్నారు. వీట న్నింటికై ఒక అవగాహన కల్పించేందుకు ఎఐఎస్ ఎఫ్ ఆద్వర్యంలో మోడల్ పరీక్షలను నిర్వహిస్తు న్నామని, విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని వారు అన్నారు. ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ,డాక్టర్స్ అకాడమీ డైరెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల విజయమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ఒత్తిడిని తట్టుకొని విజయాలు సాధించాలన్నారు. సమాజంలో పోటీ పెరుగుతుందని పోటీకి తగ్గట్టుగా ఇష్టపడి కష్ట పడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చని ఓడిపోయామని క్రుంగి పోవద్దని, ఓటమి రేపటికి విజయానికి నంది పలుకుతుందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, జిల్లా నాయకులు శివ వంశీ, బాలాజీ, ప్రతాప్ రాకేష్, రోహిత్, రాహుల్, సరూప, రేణుక తదితరులు పాల్గొన్నారు.












## గజ్జలకొండ శివ నాగేశ్వరావు కు ఈ.ఎం.టి అవార్డుకు ఎంపిక

మధిర ఆర్.సి ఏప్రిల్ 22. (జనంసాక్షి)



జీవీకే ఈఎంఆర్ఐ 108 (మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా) లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా సేవలు అందిస్తున్న ఖమ్మం జిల్లాలోని మధిర నివాసి. గజ్జలకొండ శివ నాగేశ్వరరావు కితెలంగాణ స్టేట్ లెవెల్ బెస్ట్ ఈ.ఎన్.టి అవార్డును సోమవారం జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ హెడ్ ఎం ఖలీదు మరియు డైరెక్టర్,ముంబై కమిషనర్ వెంకటేష్ చేతుల మీదగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర 108 లో పనిచేస్తున్న గజ్జల కొండ సేవ అత్యుత్తమ సేవలను కొనియాడారు.ఏ సమయంలోనూ 108 ద్వారా రోగులను సకాలంలో వైద్యశాలకు తీసుకెళ్లి రోగులను కాపాడిన సందర్భాలు చాలా ఉన్నట్లు వారు తెలిపారు. అంతేకాక 108 ద్వారా సేవలందించడంలో గజ్జలకొండ శివకు మధిర ప్రజల్లో ప్రత్యేక మైన స్థానం ఉంది. అత్యవసర వైద్య సేవల కోసం అతను 18 ద్వారా ప్రయాణికులకు బాగా తన సర్వీసును అందించినట్లు మధిర ప్రజలు కొనియాడుతున్నారు.ఈ సందర్భంగా 108 ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సైదాభూమా, నాగేంద్ర, నజీర్, శివకుమార్ మరియు తోటి ఉద్యోగులు కుటుంబ సభ్యుల శివ నాగేశ్వరావు ను అభినందించారు.

## గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలి

### అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్22(జనంసాక్షి)
గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలని, నూతన పంచాయతీ రాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాలు, వడగాలులు తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలని, గ్రామాలు పరిశుభ్రంగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవిలో త్రాగునీటి సరఫరాకు అత్యంత ప్రాముఖ్యత నివ్వాలని, ఎక్కడ త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. త్రాగునీటి వనరులు గుర్తించి అందుబాటులో ఉంచాలన్నారు. బోర్లు ఫ్లషింగ్ చేయాలని, అవసరమగు మరమ్మతులు చేయాలని, పంప్ సెట్లు అన్ని పనిచేయునట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే ప్రయివేటు నీటి వనరులను లీజుకు తీసుకోవాలన్నారు. ట్యా%శీ%కర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేయాల్సిఉన్నచోట గ్రామ పంచాయతీల ట్యాంకర్లను వినియోగించా లన్నారు. నర్సరీలు, విద్యుద్దీపాలు, మురుగు కాల్వలు, అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. ఇంటిపన్నులు, లే అవుట్ అనుమతులు, నాలా ట్యాక్స్ సక్రమంగా వసూలు చేయాలన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ల వేతనాల విడుదలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. వడ్డ దెబ్బ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట కూలీలకు అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. నీడ, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో ప్రైవేట్ ఆపరేటర్స్, డ్రైవర్ల నియామకం రద్దు చేయాలి-సిఐటియు..

మణుగూరు, ఏప్రిల్ 22 (జనంసాక్షి):
మణుగూరు సింగరేణిలో ప్రైవేట్ ఆపరేటర్స్ డ్రైవర్లను నియమించాలని చూస్తున్న యాజ మాన్య వైఖరిని సమర్ధవంతంగా కార్మిక వర్గం తిప్పి కొట్టాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి వల్లూరు వెంకటరత్నం అన్నారు. సోమవారం సీఐటీయూ కార్యాలయంలో టీవీ ఎమ్ వి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ మణుగూరు ఏరియాలో ప్రశాంతం గా ఉత్పత్తి ఉత్పాదకత లో ముందు వరుసలో ఉన్న మణుగూరు సింగరేణి కార్మిక వర్గంలో అశాంతి సృష్టించి మణు గూరు ఏరియాలో భయాందోళన సృష్టిం చాలని కొంతమంది అధికారులు ప్రయత్ని స్తున్నారని ఘాటుగా స్పందించారు. ఇటు వంటి అధికారుల ఆగడాలు ఆదిలోనే తుంచి వేయాలని అలాగే వదిలేస్తే పెచ్చు మీరుతున్నాయని హెచ్చరించారు. అధి కారుల స్వలాభం కోసం మణుగూరు ఏరియాన్ని అదః పాతాళానికి తొక్కాలని అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. వారి ఆగడాలను సింగరేణి కార్మిక వర్గం పూర్తిస్థాయిలో ఎదిరించాలని కోరారు. భవిష్యత్తులో మణుగూరు ఏరియాను నిర్వీర్యం చేసేందుకే పని చేస్తున్నారని అన్నారు వ్యక్తిగత స్వలాభం కోసం ఒకపక్క పారిశ్రామిక సంబంధాలు , పరోపక్క ప్రజా సంబంధాలను చెడ గొట్టాలని ఆ అధికారులు కుట్ర చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సింగరేణి యాజమాన్యం ఆలోచించి ప్రైవేటు డ్రైవర్ల నియామకం నిర్ణయాన్ని వెనక్కి తీసు కోవాలని హెచ్చరించారు మణుగూరులో పారిశ్రామిక ప్రజా సంబంధాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఇది ఇలానే జరిగితే భవిష్యత్తు లో కార్మికులు మరియు కార్మిక సంఘాలు దశల వారీగా ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విషయంలో గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాలు మిగతా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పూర్తిస్థాయిలో ఉద్యమించాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు కూడా ప్రైవేటీకరణ అంశంపై స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు లక్ష్మణరావు, రామ్మూర్తి , నందం ఈశ్వరరావు ,విల్సన్ రాజు, ప్రభాకర్ రావు, వై బుచ్చిరెడ్డి ,బొల్లం రాజు ,బిక్షపతి సుమన్, శ్రీకాంత్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### నూతన దంపతులకు ఆశీర్వాదం..



బూర్గంపహాడ్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన బాణావత్ చీనా, సాములు కుమార్తె బాణావత్ నాగమణి, సుధాకర్ దంపతులను మాజీ ఎంపీటీసీ భూక్యా సేవాలాల్, మాజీ సర్పంచ్ భూక్యా ఆనందరావు, బాణావత్ నర్సింహ, నూనావత్ రెడ్యాలు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కైపు రామచంద్రారెడ్డి, ఎస్ కె.పాషా, బాలిరెడ్డి, భూక్యా శ్రీకాంత్, బానావత్ అశోక్, పత్రికా విలేఖరి గాంధీ, బానావత్ మల్సూర్లు పాల్గొన్నారు.

### వినోదాన్ని ఆసర చేసుకొని క్రీడాభిమానులను

## దోపిడీ చేస్తున్న హైదరాబాద్ క్రికెట్ అసోయేషన్ బోర్డు..

**అవినీతి అక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలి..**

**డి.వై.ఎఫ్.ఐ,ఏ.ఐ.వై.ఎఫ్,పి.వై.ఎల్ ఆధ్వర్యంలో నిరసన..**

**షేక్.బషిరుద్దీన్,నలబాల.రామకృష్ణ, రాజేష్ లు డిమాండ్..**




ఖమ్మం టౌన్, ఏప్రిల్ 22(జనంసాక్షి) :ఐపీఎల్ క్రికెట్ టికెట్స్ అమ్ముకుంటున్న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ బోర్డ్ (హెచ్.సీ.ఏ),సన్ రైజర్స్ యాజమాన్యాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,హెచ్.సీ.ఏ బోర్డ్ అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ నియమించి విచారణ జరపాలని డి.వై.ఎఫ్.ఐ, ఏ.ఐ.వై.ఎఫ్,పి.వై.ఎల్ జిల్లా కార్యదర్శులు షేక్.బషిరుద్దీన్,నలబాల.రామకృష్ణ, రాజేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రికెట్ హెచ్.సీ.ఏ బోర్డు,సంస్థలు చేస్తున్న అవినీతి అక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలనీ ఆయా సంఘాల రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా డి.వై.ఎఫ్.ఐ, ఏ.ఐ.వై.ఎఫ్, పి.వై.ఎల్ వామపక్ష యువజన సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక గిరిప్రసాద్ భవన్ సీపీఐ జిల్లా కార్యాలయం ప్రాంగణంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఐపీఎల్ మ్యాచ్ లకు సంబంధించిన టికెట్ల విక్రయాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.ఉప్పల్ స్టేడియంలో ఈ నెల 25 సన్ రైజర్స్ హైదరాబాద్- రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరగాల్సి ఉందని,ఈ మ్యాచ్ కు సంబంధించిన టికెట్లను శుక్రవారం విక్రయానికి పెట్టారని, అయితే టికెట్లను పేటిఎంలో అమ్మకానికి పెట్టిన క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయాయంటూ బోర్డ్ ప్రకటించారని అనడం హాస్యాస్పదం అన్నారు.దాదాపు 36 వేలకు పైగా టికెట్లను అమ్మకానికి పెట్టిన అరగంట గంటలోపే ఏవిధంగా అమ్ముడుపోతాయో హెచ్.సీ.ఏ, సన్ రైజర్స్ యాజమాన్యాలు క్రీడా అభిమానులకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.ఇంతకుముందు ఉప్పల్ వేదికగా ముంబై, చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ల సందర్భంగా కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని ఆరోపించారు.అమ్మకాలు ప్రారంభించిన కొన్ని క్షణాల్లోనే టికెట్లను అమ్ముడు పోయాయని నిర్వాహకులు చేసిన ప్రకటన పూర్తి అర్థ రహితమని, హెచ్.సీ.ఏ, సన్ రైజర్స్ యాజమాన్యాలు టికెట్లను బ్లాక్ లో అమ్ముకుంటున్నారని ధ్వజమెత్తారు.కాగా, ఐపీఎల్ టికెట్ల విక్రయానికి సంబంధించిన ఐపిఎల్ ఫ్రాంచైజీ సన్ రైజర్స్ తో పాటు హైదరాబాద్ క్రికెట్ సంఘం ప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు.ఏ నగరంలో లేని విధంగా ఒక్క హైదరాబాద్ లోనే ఇలాంటి పరిస్థితి ఉందని, ఐపీఎల్ కు ఆతిథ్యం ఇస్తున్న ఇతర వేదికల్లో టికెట్ల అమ్మకాల్లో పారదర్శకత కనిపిస్తుందని వారు అన్నారు.హైదరాబాద్లో ఏ మ్యాచ్ జరిగినా టికెట్లను బ్లాక్లో అమ్ముకోవడం కార్పొరేట్ వ్యాపారంగా మారిందని,ఎన్ని పాలక కమిటీలు మారినా పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు రాలేదని వారు ధ్వజమెత్తారు.హెచ్.సీ.ఏ బోర్డ్,సన్ రైజర్స్ యాజమాన్యాల వికృత వ్యాపార క్రీడలో క్రీడా అభిమానులు నష్టపోతున్నారని,వారిని నిలువు దోపిడి చేస్తున్నారని వారు అన్నారు.తక్షణమే బోర్డ్ టికెట్లకు సంబంధించిన వివరాలను పబ్లిక్ డొమైన్లో పొందుపరచాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా వ్యాపారంపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ,ఏ.ఐ.వై.ఎఫ్,పి.వై. జిల్లా నాయకులు చింతల.రమేష్, శీలం. వీరబాబు, కూరపాటి. శ్రీనివాస్, మంద.సురేష ్,జక్కుల.రవీందర్,మక్కా.భరత్,గణపారపు.ఉపేందర్, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా హాస్టల్లో ముగిసిన కంటి వైద్య శిబిరాలు





మణుగూరు, ఏప్రిల్ 22 (జనంసాక్షి)
పినపాక నియోజకవర్గం లోని ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ లో డాక్టర్ గోపిలాల్ ఆధ్వర్యంలో నేత్ర వైద్యాధికారి సంజీవ సమక్షంలో విజయవంతంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..... నియోజకవర్గంలోని మణుగూరు, కరకగూడెం, పినపాక, అశ్వాపురం మండలాలలో ఉన్న 15 ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి చదువుచున్న 2599 విద్యార్థిని విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వీరిలో 90 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా కళ్ళ జోళ్ళు అవసరమని తెలిసింది. వేసవి సెలవులు ముగిసిన తర్వాత, తిరిగి పాఠశాలలు ప్రారంభమైన వెంటనే వారికి కళ్ళజోళ్ళు అందిస్తామని తెలిపారు. అలాగే 12 మంది విద్యార్థులకు మెరుగైన వైద్యం అవసరం ఉన్నందున ప్రధాన ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఈ కంటి వైద్య శిబిరాల్లో ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపిలాల్ ,ఆప్తాలమిక్ ఆఫీసర్ జి. సంజీవరావు ఆర్ పి ఎస్ కె పార్మసిస్ట్ సరస్వతి, ఏ ఎన్ఎం పుష్ప, డ్రైవర్ వెంకటేశ్వర్లు, హాస్టల్స్ ప్రిన్సిపాల్స్, వార్డెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ చైతన్యంలో కవులు, కళాకారుల పాత్ర కీలకం

**మనమ్ వికాస వేదిక ఆధ్వర్యంలో ఘనంగా కవిరాజ్ 56వ కవి సమ్మేళనం**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సమాజాన్ని చైతన్యపరచడంలో కవులు,కళాకారులది ప్రముఖ పాత్ర అని ప్రముఖ వాగ్గేయకారుడు, కవిరాజ్ సాహితి పురస్కార గ్రహీత శ్రీసిద్ధార్థ అన్నారు.ఆదివారం రాత్రి జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ ఆడిటోరియంలో మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవిరాజ్ 56వ కవి సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.నాటి తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నిన్నటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు కవులు, కళాకారులు తమ కవితల ద్వారా రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేశారన్నారు.కవి సమ్మేళనాలు ఏదో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు నిర్వహించి వదిలేస్తారని, 56 సంవత్సరాలుగా కవిరాజ్ కవి సమ్మేళనాలు నిర్వహించడం కవిరాజ్ గొప్పతనానికి, సాహిత్య అభిలాషకు నిదర్శనం అన్నారు.తన కలం ద్వారా ఎన్నో కవితలను రాసిన కవిరాజ్ కవి సమ్మేళనాలను ప్రతి ఏటా మనం వికాస్ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు.ఇలాంటి కవి సమ్మేళనాలు కొత్త కవులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా హాజరైన కవులు తమ కవిత్వాలను గద్య పద్య రూపంలో వినిపించారు.అనంతరం ప్రముఖ వాగ్గేయకారుడు, కవి శ్రీ సిద్ధార్థకు కవిరాజ్ 56వ పురస్కారాన్ని కవిరాజ్ చేతుల మీదుగా అందజేసి సత్కరించారు.ప్రముఖ కవి, కవి రాజ్ ను కవులంతా కలసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మనం వికాస్ వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్,వికాస్ విద్యాసంస్థల చైర్మన్ కట్టెకోల రాందాస్, ప్రముఖ వ్యాపారవేత్త గండూరి శంకర్, ప్రముఖ కవులు బెల్లి యాదయ్య, పునాస వెంకట్, పుప్పాల కృష్ణమూర్తి, వేముల వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, తూల శ్రీనివాస్,శీల అవిలేను, సరికొండ నరసింహారాజు, ఏబె ల్ శశి, డాక్టర్ బంటు కృష్ణ, జి.వెంకట కృష్ణమాచార్యులు, ఎంసీ రోజా, చకిలం కవిత, మనం వికాస్ వేదిక సభ్యులు, ప్రముఖ న్యాయవాది జె.శశిధర్, గెల్లీ అంజన్ ప్రసాద్, చిటిపాక వీరయ్య, సీనియర్ ఆర్టిస్టు శిరంశెట్టి ఆనంద్, బొల్లెద్దు వెంకటరత్నం, కోక రంజిత్, దైదవెంకన్న, పోతుగంటి వీరాచారి తదితరులు పాల్గొన్నారు. కవితలు చదివినవారిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ఉమ్మెంతల శ్రీహరిరావు స్మారక బహుమతులను బహుమతి ప్రదాత, న్యాయవాది జె.శశిధర్ ఆధ్వర్యంలో ప్రధానం చేశారు.

